పరిగి : గడిసింగాపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నవాబుపేట : పులుమామిడిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

వికారాబాద్: వార్డు సభలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు , అధికారులు

పరిగి, జనవరి 21: అర్హులైన ప్రతి ఒక్కరికీసంక్షేమ పథకాలు అందిస్తామని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పరిగి మండలం గడిసింగాపూర్‌లో, పూడూరు మం డల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామసభలలో సైతం దరఖాస్తులు స్వీకరించి అర్హులకు పథకాలు అందించాలన్నది సర్కారు లక్ష్యమన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారి వివరాలు చదివి వినిపించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ఉపాధిహామీ పథకంలో 20 రోజులు పనిచేసిన కూలీలకు రూ.12వేలు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, కులకచర్ల, పూడూరు, చౌడాపూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పరిగి మున్సిపాలిటి పరిధిలో నిర్వహించిన సభలలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ డైరెక్టర్ కృష్ణ, ఆర్డీవో వాసుచంద్ర, డీఆర్డీవో శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, తహసీల్దార్ ఆనందరావు, ఎంపీడీవొ కరీం, పూడూరులో ప్రత్యేకాధికారి జయసుధ, తహసీల్దార్ భరత్‌కుమార్, ఎంపీడీవో పాండు, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డిలు, దోమలో ఎంపీడీవో మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం పాల్గొన్నారు.

### వికారాబాద్ నియోజకవర్గంలో..

వికారాబాద్, జనవరి 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. హామీలు అందరికీ.. అమలు కొందరికేనా అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 1,2,3,4,5వ వార్డుల్లో వార్డు సభలు ప్రత్యేకాధికారులు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 :30 గంటల వరకు వార్డు సభలు జరిగాయి. 3వ వార్డులో నిర్వహించిన వార్డు సభకు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ హాజరయ్యారు. కాలనీ వాసుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకే అందే విధంగా చూస్తామని తెలిపారు. వికారాబాద్ మండల పరిధిలోని సిద్దులూర్, గోధుమగూడ, గొట్టిముక్కల, మైలార్‌దేవరంపల్లి, పులుసుమామిడి, ఎర్రవల్లి, కొటాలగూడ, సర్వన్‌పల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్రామాల్లో గ్రామ సభలు రైతు వేదికల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ గ్రామ సభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారు. గొట్టిముక్కల గ్రామంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పాల్గొన్నారు. సిద్దులూర్ గ్రామంలో ఎంపీడీవో వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొని గ్రామ సభలు నిర్వహించారు. ధారూరు మండల పరిధిలోని దోర్నాల్, మోమిన్‌కలాన్, మోమిన్‌కుర్దు తదితర గ్రామాల్లో గ్రామ సభలు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలో ప్రత్యేకాధి కారులు నిర్వహించారు. దోర్నాల్‌లో జరిగిన గ్రామ సభకు జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ హాజర య్యారు. లబ్ధిదారులకు పలు విషయాలపై సూచనలు, సలహాలు అందజేశారు. గ్రామ సభల్లో ప్రత్యేకాధికారి విజయేందర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. మర్పల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సభలు అంతంత మాత్రానే జరిగాయి. మొగిలిగుండ్ల, గణాపూర్, మర్పల్లి, కోట్‌మర్పల్లి, వీర్లపల్లి, కొంశట్‌పల్లి, దామస్తపూర్, జంషాద్‌పూర్, పెద్దాపూర్,షాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు ప్రత్యేకాధికారులు నిర్వహించారు. గణాపూర్‌గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు గ్రామస్తులు హాజరు కాలేదు . కొంతమందితోనే గ్రామ సభలు జరిగాయి. గ్రామ సభలపై ప్రజలు ఎక్కువగా ఆసక్తిని చూపడం లేదు. ప్రభుత్వంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బంట్వారం మండల పరిధిలోని మాలసోమారం, యాచారం, సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు అధిక మొత్తంలో ధర ఖాస్తులు చేసుకున్నారు. మాలసోమారం, యాచారం, సుల్తాన్‌పూర్ గ్రామ సభల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులు రేషన్ కార్డులకు 99 దరఖాస్తులు రాగా, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 14 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయా భరోసాకు 13, రైతు భరోసాకు 3 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో రాములు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎంపీవో నాగరాజ్, తహసీల్దార్ విజయ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వసుమతి, ప్రవంతి పాల్గొన్నారు. కోట్‌పల్లిలో పజా పాలనకు ఊరూర దరఖాస్తులు వెల్లువెత్తాయి. కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్, రాంపూర్, అన్నసాగర్, ఇందోల్ గ్రామాల్లో మంగళవారం ప్రజా ప్రాలన కార్యక్రమాన్ని నిర్వహిచగా దరఖాస్తులు కొత్తగా వచ్చాయి. ఇందులో ఇందిరమ్మ ఆత్మీయా భరోసా దరఖాస్తులు 24, ఇందిరమ్మ ఇండ్లు కొరకు 51 దరఖాస్తులు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో మార్పులు-చేర్పులు కొరకు 115 దరఖాస్తులు, రైతు భరోసా 12 దరఖాస్తులు వచ్చాయిని ఎంపీడీవో డానియల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్, మండల ప్రత్యే కాధి కారి అశోక్, ఏఈ వేణుమాదవ్, ఏఈఈ మాదురిలత, ఎంపీవో అనంత్‌రాజ్‌రెడ్డి, ఆయా పంచాయతీ కార్యదర్శులు ప్రవళిక, ప్రశాంత్‌కుమార్, మహేందర్ రాఘవేందర్ పాల్గొన్నారు.
నవాబుపేట మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరయ్యారు.

### మహిళలు లేకుండానే గ్రామసభ..

కులకచర్ల: చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామసభలో మహిళలు రాకుండానే కొంతమందితో గ్రామ సభను నిర్వహించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి మహిళలే ప్రధానంకాగా సభలో మహిళలు లేకుండా గ్రామ సభ నిర్వహించడ మేమిటని ప్రశ్నించారు. గ్రామసభ సందర్భంగా అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామస్తులు చాలా తక్కువ సంఖ్యలో హాజర య్యారు. దీంతో అధికారులు నామమాత్రంగా గ్రామసభ నిర్వహించారు. అధికారులు సమాచారం ఇవ్వకపోవడం వల్లే గ్రామస్తులు పూర్తిస్థాయిలో హాజరుకాలేదని బీఆర్ఎస్ నాయకులు మఠం రాజశేఖర్ పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామస్తులందరికీ సమాచారం అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభు పాల్గొన్నారు.


చౌడాపూర్ మండలం మందిపల్‌లో మహిళలు లేకుండానే గ్రామ సభ

## వేడుకలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

వికారాబాద్, జనవరి 21 : గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశించారు. ఈ విషయంపై అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచిం చారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకను గుణం గా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతి థులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం: ఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్, జనవరి 21 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి, సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దామని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వికారాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో వికారాబాద్ కొండాబాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యను పరి ష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రిం చడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు. జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల (బ్లాక్ స్పాట్స్ )ను గుర్తించి ...అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యాపారస్తులు, ఆటో డ్రైవర్లు , పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు. అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ , రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల సం బంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో డీటీవో పి. వెంకట్ రెడ్డి, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎవీఐ జోసెఫ్, వికారాబాద్ సీఐ భీమ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్‌కార్డు ఇస్తాం

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

వికారాబాద్, జనవరి 21 : అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు ఇచ్చే వరకు ప్రక్రియ కొన సాగుతున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో కలిసి ప్రజాపాలన, గ్రామ సభల నిర్వహణ, ప్రజల స్పందన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇచ్చే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. గతంలో రేషన్ కార్డులకు దరఖాస్తు చేయని వారు గ్రామ సభల్లో కానీ, ఎంపీడీవో కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఇంటి స్థలం ఉన్న, ఇంటి స్థలం లేని వారి జాబితా సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో గ్రామ సభల్లో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. వార్డు సభల్లో ప్రజలు ఆయా పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ , లింగ్యా నాయక్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, డీఆర్ డీవో శ్రీనివాస్, ఆర్డీవో వాసుచంద్ర, డీపీవో జయసుధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గురుకులాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, జనవరి 21: కస్తూర్బా గాంధీ గురుకులాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండల కేంద్రంలో రూ.15లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్డు ప్రారంభించిన అనంతరం, రూ.3.20కోట్ల నిధు లతో కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల అదనపు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినులు ఉన్నత చదువులు చదుకునేందుకు గాను వారికి మౌళిక వసతులు కల్పిస్తునట్లు తెలిపారు. పరిగి నియో జక వర్గంలోని పలు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులను నాలుగు లేన్ల రోడ్ల నిర్మాణాలకు రూ.3.40కోట్లతో మంజూరు కాగా టెండర్లు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్రన్, మండల ప్రత్యేకాధికారి జయసుధ, పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, మాజీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు సురేందర్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంటయ్య, ఎంపీడీవో పాండు, తహసీల్దార్ భరత్ కుమార్, శ్రీనివాస్‌గుప్త, షకీల్, అజింపటేల్,అబ్రహం, సుభాన్‌రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, జాతీయ కోచ్ పుల్లెల గోపిచంద్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో తలకొండపల్లి మండలానికి చెందిన తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్‌వో) రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువ తకు బ్యాడ్మింటన్‌లో శిక్షణ ఇప్పించి, వారిని జాతీ యస్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దాలని గోపి చంద్‌ను కోరినట్లు తెలిపారు. అనంతరం గోపీచం ద్‌ను సన్మానించారు. - కడ్తాల్, జనవరి 21

నవాబుపేటపేట మండలం చించల్‌పేట ఊరడమ్మ జాతర బోనాలు..

## 'వేయి గొంతులు..లక్ష డప్పులు' విజయవంతం చేద్దాం

కొడంగల్, జనవరి 21: ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే వేయి గొంతులు, లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేసేందుకు కొడంగల్ నియోజకవర్గం నుంచి భారీ గా తరలి వెళదామని వేయి గొంతులు-లక్ష డప్పుల సంసిద్ధత కార్యనిర్వాహన కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రెడ్డి బసిరెడ్డి గార్డెన్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహా ప్రదర్శన కార్యక్రమ సంసిద్ధత కార్యనిర్వాహన కమిటీని ఎన్నుకొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉప కులాల ఐకమత్యంతో ఏబీసీడీ వర్గీకరణ సాధించుకునే దిశగా కృషి చేద్దామని, పెద్ద ఎత్తున వివిధ మండలాల, గ్రామ ముఖ్య కార్య కర్తలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు, పార్టీలకు అతీతంగా హైదరాబాద్‌కు తరలి వెళదామని కోరారు. కార్యక్రమంలో ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు, సుభాష్ , సోమశేఖర్, యూ.రమేష్‌బాబు, దస్తప్ప, దాము, బస్సప్ప, డా. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకత..

దోమ,జనవరి 21 : మండల పరిధిలోని మల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రథం స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. విద్యార్థులు వారి ఆలోచన మేరకు సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్య క్ర మానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం సపోర్ట్‌గా నిలిచి విజయవంతం చేశారని సంస్థ ప్రతి నిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ మండల కోఆర్డినేటర్ మురళీ కృష్ణ పాల్గొన్నారు.

## పీఏసీఎస్ సభ్యుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కులకచర్ల, జనవరి 21 : పీఏసీఎస్ సభ్యుడుగా ఉన్న చెల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ అనంతయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగు లయ్య మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు రూ. తొమ్మిదివేటు పీఏసీఎస్ నుంచి అందజేశారు. ఆయన వెంట కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మారి స్వామి, గోపాల్‌నాయక్, కొండ కిష్టయ్య, లాలయ్య, అమృతయ్య, ఆనందం, నాగని ఎల్లయ్య, శ్రీనివాస్, భరత్‌రెడ్డి, బాలకృష్ణ, వెంకట్, కేశవులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కారు ఢీకొని బైకిస్టుకు గాయాలు

పరిగి, జనవరి 21 : ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను పరిగి ఎమ్మెల్యే రామ్మో హన్‌రెడ్డి ప్రయాణిస్తున్న వాహనం ఢీకొని బైకిస్టుకు గాయాలయ్యాయి. మం గళవా రం సాయంత్రం పరిగి మండలం గడి సింగాపూర్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సమావేశం అనంతరం ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న వా హనం ప్రధాన రహదారిపై పరిగి నుంచి ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను ఢీకొ ట్టింది. ఈ సంఘటనలో రూప్‌సింగ్ తం డాకు చెందిన నేనావత్ మిట్టుకు గాయాల య్యాయి. దీంతో వెంటనే అతడిని ఆసు పత్రికి తరలించి చికిత్స చేయించారు.

## కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న ఇద్దరి పై కేసు నమోదు

ధారూరు, జనవరి 21: గ్రామ సభలో విధులు నిర్వహిస్తున్న పోలీస్‌కానిస్టేబుల్ పై చేయి చేసుకున్న ఇద్దరు వ్యక్తలపై కేసు నమోదు చేసినట్లు ధారూరు ఎస్ఐ వేణు గోపాల్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ధా రూరు మండలం మైలారం గ్రామసభలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ రాందాస్‌పై మైలారం ముందలి తండాకు చెందిన అంగోత్ బద్యానాయక్, రమావత్ శ్రీనివాస్ మద్యం మత్తులో న్యూసెన్స్ చేస్తుండగా వారిని వారించబోయిన కాని స్టేబుల్ రాందాస్‌పై బద్యానాయక్ చేయి చేసుకోగా, రమావత్ శ్రీనివాస్ కానిస్టేబుల్ నెట్టాడు. ఈ విషయంపై వారిపై కేసు నమో దు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయులకు ట్రైనీ కలెక్టర్ సూచనలు..



వికారాబాద్, జనవరి 21 : మోమిన్‌పేట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి పాల్గొన్నారు. ఇందులో భాగంగా యంగ్ ఒరటర్స్ క్లబ్ ఇంగ్లిష్ పాఠశాలలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అంద జేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం, స్థానిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానో పాధ్యాయులు సమ్మయ్య, మేకనంపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గౌరీ శంకర్, శిక్షణ ఫౌండేషన్ మెంటర్ రాజు కుమార్ గుప్తా పాల్గొన్నారు.

## లబ్ధిదారుడికి.. సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కులకచర్ల, జనవరి 21: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు చాలా ఉపయోగపడుతున్నదని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మం గళవారం కులకచర్ల మండల కేంద్రంలోని చాపల రాజేశ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు వెంకట య్యగౌడ్, మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ల ఆనం దం, రజకసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేశ్, భవననిర్మాణ సం ఘం అధ్యక్షుడు అయ్యలగారి కృష్ణయ్య, కాకి నరహరి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★Wanted Reg. clear Plot 300 Sq.yards Moinabad, Chevella. Genuine Seller may Contact: USA WhatsApp: 8153429593.
NT-337385
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వికారాబాద్,జనవరి 21: ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్‌లో జరిగే వేయి గొం తులు, లక్ష డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిల్లి కండ్ల ఆనంద్ మాదిగ తెలిపారు. మంగళ వారం వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల ప్రచార రథ యాత్ర వికారాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

## పెద్దేముల్‌ను సబ్‌డివిజన్ చేయాలని వినతి

పెద్దేముల్ , జనవరి 21 : పెద్దేముల్ మం డలాన్ని, కోట్‌పల్లి, బంట్వారం మండ లాలను కలుపుకొని సబ్ డివిజన్‌గా ఏర్పా టు చేయాలని మంగళవారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రె డ్డికి గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. కొత్తగా తట్టేపల్లి మండలం ఏర్పాటు ప్రయత్నాలు జరుగు తున్నాయన్నారు. కావున పంచాయతీ ఏడీ, వ్యవసాయ శాఖ ఏడీ, విద్యుత్ ఏడీ , పోలీస్ సర్కిల్ ఆఫీస్‌తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ లను ఏర్పాటు చేస్తూ సబ్ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా ప్రతి మంగళవారం జరిగే కూర గాయల సంతను గ్రామంలో కాకుండా అందరికీ అందుబాటులో ఉండే చౌరాస్తా కు మార్చాలని వినతిపత్రంలో పేర్కొన్నా రు. కార్యక్ర మంలో అఖిల్, వెంకట్, అనం తకోటి, ప్రవీణ్‌కుమార్, ఎండి. రియాజ్, ఎస్. పాండు, ఎండి. రహీం, గోపాల్, యాసిన్ ఖురేషి, నందు, ఆరీఫ్, డీవై నర్సింహులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962